ఎం గోపీకృష్ణ తీసిన సచివాలయ ఫొటో



బందగీ గోపి తీసిన ఫొటో

గడసంతల శ్రీనివాస్ తీసిన ఫొటో

సూర్య శ్రీధర్ తీసిన ఫొటో

నమస్తే తెలంగాణ, టీటీ ఫొటో జర్నలిస్టులకు అవార్డులు

న్యూస్ ఫొటో కాంపిటీషన్ -2024 విజేతల ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 18(నమస్తే తెలంగాణ): ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఫొటో జర్నలిస్టుల సంఘం నిర్వహించిన 'రాష్ట్ర స్థాయి న్యూస్ ఫొటో కాంపిటీషన్ -2024'లో నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఫొటో జర్నలిస్టులకు అవార్డులు వరించాయి. మొత్తం 28 మందికి అవార్డులు ప్రకటించగా, నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే నుంచి నలుగురు ఎంపికయ్యారు. తెలంగాణ ఫొటోజర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు అనుమళ్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కేఎన్ హరి మాట్లాడుతూ.. 31 జిల్లాల నుంచి 100 మంది ఫొటోజర్నలిస్టులు తమ ఎంట్రీలను పంపారని చెప్పారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశామని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్, సీఎం సీపీఆర్వో బీ అయోధ్యరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ సీహెచ్ సుశీల్‌రావు, సీనియర్ ఫొటోజర్నలిస్ట్ హెచ్ సతీశ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి, ఉత్తమ వార్త చిత్రాలను ఎంపిక చేశారని పేర్కొన్నారు. ప్రథమ బహుమతికి మహిమల భాస్కర్‌రెడ్డి, వెలుగు (సిద్దిపేట), ద్వితీయ బహుమతికి పీ సురేంద్ర, డెక్కన్ క్రానికల్ (హైదరాబాద్), తృతీయ బహుమతికి ఏ తరుణ్, టైమ్స్ ఆఫ్ ఇండియా (హైదరాబాద్) ఎంపికయ్యారని తెలిపారు. 25 మందికి కన్సోలేషన్ బహుమతులు ప్రకటించినట్టు చెప్పారు. వీరిలో నమస్తే తెలంగాణ నుంచి గడసంతల శ్రీనివాస్ (హైదరాబాద్), గోపి కృష్ణ (హైదరాబాద్), బందగీ గోపి (మహబూబ్‌నగర్), సూర్య శ్రీధర్, తెలంగాణటుడే (హైదరాబాద్) ఉన్నారని పేర్కొన్నారు. ఈ ఛాయా చిత్ర ప్రదర్శనను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణ హాజరవుతారని వెల్లడించారు.

బడులకు వెయ్యికోట్ల బకాయి

- సివిల్ వర్క్స్ బిల్లులే 650 కోట్లు
- ఏదో ఒకటి తేల్చాలన్న విద్యాశాఖ

హైదరాబాద్, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో సర్కారు బడుల రూపురేఖలు మార్చేందుకు కేసీఆర్ సర్కారు చేపట్టిన 'మన ఊరు – మన బడి' ప్రశ్నార్థకమైంది. ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తారా? లేక ఆపేస్తారా? అన్నది ఇప్పటికీ తేలడం లేదు. దీనిపై ఏదో ఒకటి తేల్చాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. పథకం కొనసాగింపు, పెండింగ్ బిల్లులు క్లియరెన్స్‌పై స్పష్టతనివ్వాలని లేఖలో ప్రస్తావించినట్టు తెలిసింది. మొత్తం 12 అంశాలతో బడులను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాన్ని మూడు విడతలుగా అమలుకు గత ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధంచేసింది. 2022 మార్చి 8న వనపర్తిలో కార్యక్రమాన్ని ప్రారంభించింది. మొదటి విడతలో 9,123 స్కూళ్లను ఎంపిక చేసింది. వీటి అభివృద్ధికి రూ.3,497 కోట్లు అవసరమవుతాయని అప్పట్లో తేల్చారు. 9,123 బడుల్లో పనులు సైతం చేపట్టారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు చేపట్టిన పనులకు సంబంధించి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రూ. 650 కోట్లు సివిల్‌వర్క్స్‌కు సంబంధించినవే! మరో రూ. 350 కోట్లు ఇతర పనులవి ఉన్నాయి. గత డిసెంబర్ నుంచి రూపాయి కూడా విడుదల కాలేదు.

సబ్ కమిటీల పాలన

మొదటిపేజీ తరువాయి...

శాఖాపరమైన కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ, కమిటీల సమావేశాలు ఏర్పాటు చేయటానికి జీఏడీ అధికారులు సైతం తలలు పట్టుకుంటున్నారు. పోనీ ఈ కమిటీలతో ఇప్పటివరకు ఒక్క సమస్యకైనా శాశ్వత పరిష్కారం దొరికిందా? అని ప్రశ్నిస్తే లేదనే సమాధానమే వస్తున్నది. దీంతో క్యాబినెట్ సబ్‌కమిటీల చిత్తశుద్ధిపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

క్యాబినెట్ నిర్ణయాలు అమలయ్యేదెప్పుడు?

సాధారణంగా క్యాబినెట్ సమావేశంలో ఏదైనా నిర్ణయం తీసుకుంటే వెంటనే సంబంధిత శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు దాని అమలుపై దృష్టిసారిస్తారు. విధివిధానాలు రూపొందించుకొని, సీఎం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా అమలు చేస్తుంటారు. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాల అమలుపైనా మళ్లీ సబ్ కమిటీ వేస్తున్నారు. దీంతో ముందుగా అధికారులు వివరాలు సేకరించి, సదరు మంత్రితో చర్చించి, ఆ అంశాలను క్యాబినెట్ సబ్‌కమిటీ ముందు ఉంచాల్సి వస్తున్నది. కమిటీ కొన్నిసార్లు సమావేశమై చర్చించి, నిర్ణయం తీసుకొని, సీఎం వద్దకు ఫైల్ పంపుతున్నది. ఈ ప్రక్రియ అంతా పూర్తి కావటానికి ఎంత సమయం పడుతుందో తెలియని పరిస్థితి. 9 నెలల కిందట ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో వేసిన కమిటీలే ఇప్పటికీ కొనసాగుతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చిన్న చిన్న అంశాలపై కూడా ప్రభుత్వానికి తుది నివేదిక ఇచ్చిన దాఖలాలు కనిపించటం లేదు. ఉదాహరణకు 2008 డీఎస్సీలో నష్టపోయిన అభ్యర్థులకు కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇవ్వాలని ఫిబ్రవరిలో నిర్ణయం తీసుకున్నారు. ఏపీలో ఇప్పటికే అమలవుతున్న విధానాన్ని పరిశీలించి, విధివిధానాలు ఖరారు చేయాలని సబ్‌కమిటీని ఏర్పాటుచేశారు. ఇప్పటికే విద్యాశాఖ వద్ద సంపూర్ణంగా వివరాలు ఉన్నాయి. వాటిని అధ్యయనం చేసి నెల రోజుల్లో ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉన్నా.. 6 నెలలుగా కాలయాపన చేస్తూనే ఉన్నారు.

సీఎం సబ్‌కమిటీ ఉన్నట్టేనా?

విద్యారంగాన్ని పటిష్టం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సబ్‌కమిటీ ఏర్పాటైంది. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క ఇందులో సభ్యులుగా ఉన్నారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని చెప్పారు. కానీ ఈ కమిటీ ఏం పనిచేస్తున్నదో తెలియని పరిస్థితి.

ప్రజాపాలన కమిటీ పనిచేస్తున్నదా?

ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్‌లో ఐదు గ్యారంటీల అమలుకు ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. వీటి అమలుకు ఈ ఏడాది జనవరి 8న క్యాబినెట్ సబ్‌కమిటీని నియమించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇందులో సభ్యులుగా ఉన్నారు. చివరిసారిగా ఫిబ్రవరి 1న సీఎంతో కమిటీ సమావేశమైంది. ఆ తర్వాత కమిటీ ఊసే లేదు. కమిటీ కొనసాగుతున్నదా? అన్నదానిపైనా స్పష్టత లేదు. ఒక వేళ ఉంటే ప్రజాపాలనకు వచ్చిన దరఖాస్తులు, అర్హులందరికీ అందుతున్నాయా? లేవా? కొత్త దరఖాస్తుల ప్రక్రియ వంటి అంశాలపై ఎందుకు రివ్యూ చేయడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

వరుస భేటీలు.. కనిపించని ఫలితాలు

జీవో 317, జీవో 46 అమలుపై మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తో ఒక కమిటీని ఫిబ్రవరిలో నియమించింది. కమిటీ ఇప్పటివరకు అనేకసార్లు భేటీ అయ్యింది. చర్చల మీద చర్చలు జరుగుతున్నా ఇప్పటి వరకు ఒక్క నిర్ణయం కూడా వెలువడలేదు. దీంతో ఉద్యోగుల ఉసూరుమంటున్నారు.

కోర్టు అడుగుతున్నా సాగదీతే..

డీఎస్సీ 2008లో నష్టపోయిన అభ్యర్థులకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వాలని ఈ ఏడాది ఫిబ్రవరిలో క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారు. త్వరలో ఉద్యోగాల్లో చేరబోతున్నామని అభ్యర్థులు భావించగా ప్రభుత్వం భిన్నంగా స్పందించింది. జీవో 317, 46పై ఏర్పాటుచేసిన క్యాబినెట్ సబ్‌కమిటీకే విధివిధానాల ఖరారు బాధ్యత అప్పగించింది. అప్పటి నుంచి విద్యాశాఖ అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా ఉన్నా.. సబ్‌కమిటీ సమావేశాలు జరుగుతున్నాయే తప్ప ఈ విషయాన్ని తేల్చటం లేదు. మరోవైపు ఉద్యోగాలు ఇచ్చే అంశం ఏమైందని పదేపదే న్యాయస్థానం అడ్వకేట్ జనరల్‌ను అడుగుతున్నా, సాగదీత ధోరణి కనిపిస్తున్నది. చివరగా ఈనెల 27లోగా ప్రక్రియ పూర్తిచేస్తామని ఏజీ గడువు తీసుకున్నారు. ఆలోగానైనా పూర్తి చేస్తుందా? అని అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.

ఈ సీజన్‌కు భరోసా ఎగ్గొట్టేందుకేనా?

రైతు భరోసా అమలు కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో సబ్ కమిటీని జూలైలో ప్రభుత్వం నియమించింది. 15 రోజుల్లోగా ఆ సబ్‌కమిటీ నివేదిక ఇస్తుందని సర్కారు తెలిపింది. ఈ నివేదికను అసెంబ్లీలో పెట్టి చర్చించి, అమలు చేస్తామని సర్కారు పెద్దలు ప్రకటించారు. మంత్రులు కూడా హడావుడిగా జిల్లాల పర్యటనలు, వరుస సమావేశాలు నిర్వహించారు. ఆ తర్వాత దాని ఊసే లేకపోయింది. రైతు రుణ మాఫీని ప్రచారం చేసుకొని, ఈ సీజన్ రైతుభరోసా వేయకుండా ఎగ్గొట్టింది.

ఇబ్బడిముబ్బడిగా కమిటీలు

షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణపై మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఇందులో మంత్రులు దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నారు. ఈ కమిటీ సమావేశాల ఊసే లేదు. తెలంగాణ అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం తుదిరూపుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో ఓ కమిటీని నియమించారు. ఈ కమిటీ వివిధ వర్గాల వారితో చర్చలు జరుపుతుందని అప్పట్లో చెప్పారు. కానీ ఇప్పటివరకు తేల్చిందేమీ లేదు. ఇలా ప్రభుత్వం వేసిన కొన్ని సబ్‌కమిటీలు అసలు ఊసులోనే లేవు. కొత్త రేషన్‌కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డుల జారీకి, జల వనరుల రక్షణకు.. ఇలా ఇబ్బడిముబ్బడిగా సబ్‌కమిటీలను నియమించింది.

మంత్రులపై పనిభారం.. దొరకని సమయం

కొన్ని కమిటీలు సమాశాలు నిర్వహిస్తున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు. ఇలా క్యాబినెట్ సబ్ కమిటీల పేరుతో కాలయాపన తప్ప... సమస్య పరిష్కారం కావటం లేదని అటు ప్రజలు, ఇటు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. 'సమగ్రంగా సంప్రదింపులు జరుపుతున్నాం' అనే వంకతో నెలలపాటు సమయం వృథా చేస్తున్నారని మండిపడుతున్నారు. ఒక్కో మంత్రికి నాలుగైదు కమిటీల్లో చోటు కల్పించటంతో.. వారికి కూడా పనిఒత్తిడి పెరిగిందని సచివాలయ వర్గాలు చెప్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కమిటీలను వేగవంతం చేసి తుది నివేదికలు తెప్పించుకోవాలని కోరుతున్నారు. భవిష్యత్తులో అత్యంత కీలకమైన అంశాలపై తప్ప మంత్రులతో కమిటీలు వేయొద్దని, ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించాలని పేర్కొంటున్నారు.

కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

- పార్టీలో తగిన గుర్తింపు లేదని మనస్తాపం
- పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న భగవాన్
- మిర్యాలగూడ పట్టణంలో ఘటన

మిర్యాలగూడ, ఆగస్టు 18: పార్టీలో తనకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని కాంగ్రెస్ కార్యకర్త ఒంటిపై పెట్రోల్ పోసుకొని శనివారం రాత్రి నిప్పంటించుకున్నాడు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ పరిధిలోని హైదలాపురం ఇందిరమ్మ కాలనీకి చెందిన భగవాన్ 4ఏండ్లుగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నాడు. కాలనీలో ఆదివారం గుడి పండుగ ఉండగా.. ఫ్లెక్సీలో తన ఫొటో లేదని మనస్తాపం చెందాడు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి ప్రాముఖ్యత ఇస్తున్నారని, తనకు అన్యాయం జరుగుతున్నదని ఆవేదనతో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు మంటలను ఆర్పి మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. భగవాన్ ఆటో తోలుతూ జీవనం సాగిస్తున్నాడని, అతడి కుటుంబాన్ని కాంగ్రెస్ ఆదుకోవాలని ఆటో యూనియన్ నాయకులు కోరారు. వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. భగవాన్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

సుచిత్రలో లలితా జ్యువెలర్స్ బ్రాంచ్‌ని ప్రారంభిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, లలితా జ్యువెల్లర్స్ యజమాని ఎం కిరణ్‌కుమార్‌తో పాటు తదితరులు

'సుచిత్ర'లో లలితా జ్యువెలర్స్ బ్రాంచ్ ప్రారంభం

కుత్బుల్లాపూర్,ఆగస్టు18: సుచిత్రలో లలితా జ్యువెల్లర్స్ 56వ బ్రాంచ్ అట్టహాసంగా ప్రారంభమైంది. లలితా జ్యువెల్లర్స్ ఎండీ ఎం.కిరణ్‌కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, కూన శ్రీశైలం గౌడ్, స్థానిక కార్పొరేటర్ చెరకుపల్లి తారాచంద్రారెడ్డి, ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్, ఆయా పార్టీల శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ బంగారు భవిష్యత్‌కు నమ్మకమైన పెట్టుబడి బంగారమని తెలిపారు. జ్యువెల్లరీ రంగంలో అతితక్కువ కాలంలో లలిత జ్యువెలర్స్ విశేష ఆదరణ పొందిందని యాజమాన్యాన్ని అభినందించారు.

హైదరాబాద్ అభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎనలేనిది

- కాంగ్రెస్‌కు అధికారంలోకి రావడంలో బోసురాజు క్రియాశీల పాత్ర
- రాబోయే ఎన్నికల్లో క్షత్రియులకు టికెట్లు ఇస్తాం
- క్షత్రియ సేవా సమితి అభినందన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

గచ్చిబౌలి స్టేడియంలో అల్లూరి విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సర్వతోముఖాభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎనలేనిదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాజులకు శ్రమ, పట్టుదల ఎక్కువని, వారు ఏ రంగంలోనైనా రాణిస్తారని కొనియాడారు. సినీ రంగంలో కృష్ణంరాజు ఉన్నత స్థాయికి ఎదిగితే.. ఇప్పుడు ఆయన వారసుడు ప్రభాస్ హాలీవుడ్‌తో పోటీ పడేలా రాణిస్తున్నారని ఉదహరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో బోసురాజు అత్యంత క్రియాశీల పాత్ర పోషించారని చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రాకపోయినా పార్టీ విజయం కోసం బోసురాజు కష్టపడి పనిచేశారని, అందుకే ఆయనకు రాహుల్ గాంధీ మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో క్షత్రియులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. క్షత్రియుల తరపున శ్రీనివాసరాజును తమ ప్రభుత్వంలో సలహాదారుగా నియమించామని, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కో-చైర్మన్‌గా శ్రీనిరాజును నియమించామని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని క్షత్రియులకు పిలుపునిచ్చారు. క్షత్రియభవన్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడంతో పాటు అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కర్ణాటక మంత్రి బోసురాజు, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టులో వాదనల కోసమే

- అభిషేక్ మను సింఘ్వీకి రాజ్యసభ సీటు

హైదరాబాద్, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ) రాష్ట్ర విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై చట్టసభలతోపాటు సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించేందుకే రాజ్యాంగ, న్యాయ కోవిదుడు అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలతో మాట్లాడుతూ.. అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలన్న ప్రతిపాదనను వెంటనే ఆమోదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పునర్విభజన చట్టం అమలులో రాజ్యాంగ, న్యాయపరమైన అనేక చిక్కులు, అవాంతరాలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. వీటిపై చట్టసభలు, న్యాయస్థానాల్లో అభిషేక్ మను సింఘ్వీ గట్టిగా వాదిస్తారని చెప్పారు. మాజీ ఎంపీ కేకే పెద్దమనసుతో క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారని సీఎం రేవంత్ కొనియాడారు. సింఘ్వీ సోమవారం నామినేషన్ వేస్తారని చెప్పారు. రైతు కృతజ్ఞత సభ, సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణపై ఢిల్లీ పెద్దలతో మాట్లాడితేదీలు వెల్లడిస్తామన్నారు.



జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లో కొత్త షోరూమ్‌ను ప్రారంభిస్తున్న చాగంటి కోటేశ్వర్‌రావు

జూబ్లీహిల్స్‌లో 'కాంచీపురం వరమహాలక్ష్మీ' కొత్త షోరూమ్

హైదరాబాద్ సిటీబ్యూరో, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లో కాంచీపురం వరమహాలక్ష్మీ సిల్క్స్ కొత్త షోరూమ్‌ను చాగంటి కోటేశ్వర్‌రావు ఆదివారం ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా సిల్క్ వస్త్రాలకు మహిళల నుంచి మంచి ఆదరణ ఉందని, వారు మెచ్చే వివిధ డిజైన్ల బనారస్, ఉప్పాడ, ధర్మవరం చీరలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.

ఏసీబీకి చిక్కిన ఆలయ ఈవో

- రూ.20 వేలతో పట్టుబడిన భిక్షమాచారి

కొత్తగూడ/మరిపెడ, ఆగస్టు 18: మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ ఆలయ ఈవో భిక్షమాచారి ఆదివారం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఆలయ పరిధిలో పూజా సామగ్రి దుకాణం నిర్వహించే నల్లపు సాంబయ్య నుంచి డబ్బులు డిమాండ్ చేశాడు. దీంతో విసుగుచెందిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పథకం ప్రకారం రూ.20 వేలు ఈవోకు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని భిక్షామాచారి ఇంట్లో కూడా ఏసీబీ అధికారులు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో రూ.70 వేల నగదు, 270 గ్రాముల వెండి, 4 గ్రాముల బంగారం లభ్యమైనట్టు ఏసీబీ సీఐ ఎస్ రాజు తెలిపారు.

కొడంగల్ లిఫ్ట్ 'మేఘా' చేతికే!

మొదటిపేజీ తరువాయి...

తెలిసిందే. ఈ పనులనూ మేఘా చేపట్టింది. ఈ నేపథ్యంలో ఆ సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్‌లు వెల్లువెత్తుతున్నాయి. అయినప్పటికీ అదే సంస్థకు భారీ ప్రాజెక్టును కట్టబెడుతున్నారనే వార్తలపై ఇంజినీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో నిధులను వృథా చేయబోమంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో అందుకు భిన్నంగా ముందుకుసాగుతుండటంపై ఇరిగేషన్ అధికారులు సైతం మండిపడుతున్నారు. అందుకు తాజాగా చేపట్టబోతున్న నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమే (ఎన్‌కేఎల్ఐఎస్) ఉదాహరణగా నిలుస్తున్నదని వివరిస్తున్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కొడంగల్, నారాయణపేట నియోజకవర్గాలకు సాగునీటిని ఇచ్చే ప్రతిపాదనలున్నా కూడా వాటిని పక్కనపెట్టి రూ.4,350కోట్ల వ్యయంతో ఎన్‌కేఎల్ఐఎస్‌ను చేపట్టడంపై ఇరిగేషన్ అధికారులు, సాగునీటిరంగ నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సొంత ఇమేజ్ కోసమే సీఎం రేవంత్‌రెడ్డి ప్రాజెక్టును చేపడుతూ రూ.వేల కోట్ల నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఇంజినీర్లు, సాగునీటి రంగ నిపుణులు విమర్శిస్తున్నారు.

2 ప్యాకేజీలుగా పనులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేట, కొడంగల్, మక్తల్ నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగునీటితో పాటు నారాయణపేట జిల్లాలో తాగునీటి అవసరాలకు ఎన్‌కేఎల్ఐఎస్ చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. మొత్తంగా 2 ప్యాకేజీలుగా లిఫ్ట్ పనులు చేపట్టాలని నిర్ణయించింది. మొదటి ప్యాకేజీలో పంచ్‌దేవ్‌పహాడ్ పంపింగ్ స్టేషన్, భూత్పూర్ పంపింగ్ స్టేషన్లతోపాటు, ఊట్కూరు, జయమ్మ, కానుకుర్తితోపాటు పలు చెరువుల అభివృద్ధి చేపట్టనున్నారు. అందుకు రూ.1,134.62 కోట్లు అవుతాయని అంచనా వేశారు. రెండో ప్యాకేజీలో ఊట్కూరు, కానుకుర్తి పంపింగ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నారు. అందుకు రూ.1,126.23 కోట్లు వ్యయాన్ని అంచనా వేశారు. మొత్తంగా పంపింగ్ సిస్టమ్ కోసమే రూ.2,260.85 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఇవిగాక 2వ దశలో జాజాపూర్, దౌల్తాబాద్, బొమ్రాస్‌పేట, లక్ష్మీపూర్, ఎర్లపల్లి, హుస్నాబాద్, కొడంగల్.. మొత్తంగా 7 చెరువుల నీటి నిల్వసామర్థ్యాన్ని పెంచడంతోపాటు, గ్రావిటీ కాల్వలు, ఆయకట్టుకు నీటిని అందించే డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం తదితర వాటికి మరో రూ.1,404.50 కోట్లు వ్యయమవుతుందని ఇరిగేషన్ శాఖ అంచనా వేసింది. అయితే ఇటీవలే రెండు ప్యాకేజీల పనులకు టెండర్లను ఆహ్వానించింది. 24వ తేదీతో తుది గడువుగా నిర్ణయించింది. ఈ పనులు చేపట్టేందుకు దాదాపు రూ.3 వేల ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

'పాలమూరు'లో ప్రతిపాదలున్నా..

కొడంగల్-నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా మొత్తం లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందివ్వాలని నిర్ణయించారు. మక్తల్ నియోజకవర్గంలో ఊట్కూరు, మక్తల్ మండలాల పరిధిలో 25,783 ఎకరాలు, నారాయణపేట నియోజకవర్గంలో నారాయణపేట, ధన్వాడ, దామరగిద్ద మండలాల్లో 20,472 ఎకరాలు, కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, మద్దూరు, కోస్గి, దౌల్తాబాద్, బోమ్రాస్‌పేట మండలాల్లో 53,745 ఎకరాలను ప్రతిపాదించారు. దాంతో పాటు 0.38 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసి నారాయణపేట జిల్లాలోని పలు గ్రామాలకు తాగునీటిని అందివ్వాలని నిర్ణయించారు. అయితే వాస్తవానికి ఆయా ప్రాంతాలకు ఇప్పటికే చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద సాగునీరివ్వాలని నిర్ణయించారు. ఆ ప్రాజెక్టులో కీలకమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ నుంచి సాగునీరిచ్చేందుకు ప్రతిపాదలున్నాయి. ప్రధాన కాల్వల తవ్వకానికి సైతం గత ప్రభుత్వం దాదాపు రూ.5,600 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను కూడా పిలిచింది. అదీగాక ఉద్దండాపూర్ కెనాల్‌పై అదనంగా పలుచోట్ల చిన్న చిన్న లిఫ్ట్‌లను ఏర్పాటు చేసి కొడంగల్, నారాయణపేట నియోజకవర్గాల్లోని ఎత్తయిన ప్రాంతాలకు సైతం నీటిని అందించాలని గతంలోని నిర్ణయించింది. అయినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ టెండర్లను రద్దు చేసింది. ప్రతిపాదనలన్నీ పక్కన పెట్టి సీఎం రేవంత్‌రెడ్డి కొత్తగా నారాయణపేట, కొడంగల్ లిఫ్ట్‌ను చేపట్టడంపై విమర్శలు వస్తున్నాయి. నిధులు వృథా తప్ప మరేమీ లేదని పెద